

మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన
దుద్యాల మండలంలోని పోలేపల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు

# కాంగ్రెస్‌కు కాలం చెల్లింది.. బీజేపీకి ఉనికే లేదు

- గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి మహేందర్‌రెడ్డి
- మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన 200 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు

బొంరాస్‌పేట, నవంబర్ 21 : కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందని, బీజేపీ ఉనికిలోనే లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దుద్యాల మండలంలోని పోలేపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీమన్నారాయణ, మాజీ సర్పంచ్ అమ్మన్న, రాఘవేందర్, వెంకటయ్య, విజయకుమార్, గుర్‌నాథ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు 200 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరందరికీ మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లోనే గ్యారెంటీ లేదని.. ఇక ఆరు గ్యారెంటీలకు దిక్కెక్కడిదన్నారు. 25 ఏండ్లుగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, 10 ఏండ్లుగా రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు చేసిందేమీ లేదని విమర్శించారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలను ఎక్కువకాలం భయభ్రాంతులకు గురిచేయలేమని రేవంత్‌రెడ్డి, గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలన్నారు. తొమ్మిదేండ్లలో తొమ్మిదిసార్లు కూడా కొడంగల్ ముఖం చూడని రేవంత్‌రెడ్డి ఏ మొహం పెట్టుకుని ప్రజలను ఓట్లు అడిగేందుకు వస్తున్నాడని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ బొంరాస్‌పేట, దుద్యాల మండలాల అధ్యక్షులు కోట్ల యాదగిరి, చాంద్‌పాషా, రెండు మండలాల ఇన్‌చార్జులు కరాటే రాజు, కిషన్‌రావు, పోలేపల్లి సర్పంచ్ రామకృష్ణారెడ్డి, పార్టీ నాయకులు వెంకటేశ్, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అంజన్న గెలుపునకు కృషి

షాద్‌నగర్, నవంబర్ 21 : షాద్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గెలుపునకు కృషి చేస్తానని బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ సీనియర్ నాయకుడు పటోళ్ల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరానని తెలిపారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ షాద్‌నగర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, గడప గడపకూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించి బీఆర్‌ఎస్ గెలుపునకు సైనికుడిలా పని చేస్తానన్నారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గెలుపునకు కృషి చేయాలని మంత్రి కేటీఆర్ సూచించినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి గడపకూ వివరించాలన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. మంత్రి సూచించిన విధంగా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అంజన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మంత్రిని కలిసి వారిలో కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.




మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన
బీజేపీ సీనియర్ నాయకుడు పటోళ్ల వెంకటేశ్వరరెడ్డి

# ఊరూరా కారు జోరు

- మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేల సమక్షంలో కొనసాగుతున్న వలసలు
- ప్రగతి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు
- తిరుగులేని శక్తిగా అవతరిస్తున్న గులాబీ పార్టీ
- అయోమయంలో ప్రతిపక్షాలు

## అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

**చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి**



ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన దామస్తాపూర్‌కు చెందిన నాయకులు

మర్పల్లి, నవంబర్ 21 : బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దామస్తాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు 30 మంది గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, విశాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రాంరెడ్డి, అరుణ్‌కుమార్, ముకేశ్‌రెడ్డి, యాదగిరి, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, దయాకర్‌నెడ్డి, నర్సింహారెడ్డి, ఫెరోజ్, కాసిం, నర్సింహులు, నరేందర్, బీఎస్పీకి చెందిన సమ్మయ్యతో పాటు వివిధ పార్టీలకు చెందిన మరో 15 మంది నాయకులు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు యాదవ్‌రెడ్డి, పురుశోత్తమరెడ్డి, అశోక్‌రెడ్డి, మాణిక్యం, రాములు ఆధ్వర్యంలో ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ చేరారు. ఈ సందర్భంగా ఎంపీ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బంట్వారం మండలంలోని యాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు ఆశిరెడ్డితో పాటు మరికొంత మంది నాయకులు ఎంపీటీసీ శరణురెడ్డి అధ్వర్యంలో ఎంపీ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మధుకర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నాయబ్‌గౌడ్, బట్టురమేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లేశం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, మండల నాయకులు పాల్గొన్నారు..



ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన
ముర్తూజగూడకు చెందిన కాంగ్రెస్ నాయకులు

## ప్రతిపక్షాల కుట్రలకు బలి కావద్దు

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

మొయినాబాద్, నవంబర్ 21 : ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను ప్రలోభ పెట్టేందుకు చేస్తున్న కుట్రలకు బలి కావద్దని బీఆర్‌ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని ముర్తూజగూడకు చెందిన కాంగ్రెస్ నాయకులు అవురం విక్రమ్‌రెడ్డి, సామ మల్లారెడ్డి, గోపాల్, గణేశ్, ఎండీ మోసిన్‌ఖాన్, కరుణాకర్, సీహెచ్ విజయ్, ప్రశాంత్, రమేశ్, వినోద్‌తో పాటు మరో 100 మంది కార్యకర్తలు మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యాదయ్య సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్‌ఎస్ వైపే ఉన్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీహరియాదవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఏ రవూ ఫ్, లీగల్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు పెంటారెడ్డి, వెంకటేశ్‌యాదవ్, వీరయ్య, మతీన్‌ఖాన్ పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ Wanted Data Entry Operators/ Electricians at Tukkuguda. Salary: Rs.10,000/- to 18,000/- per month. Call: 8143977213.
NT-320786

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## అందరి చూపు.. బీఆర్‌ఎస్ వైపే..

**ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**

మోమిన్‌పేట, నవంబర్ 21 : తెలంగాణలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేస్తున్న అభివృద్ధిని చూసి అందరూ బీఆర్‌ఎస్ వైపే చూస్తున్నారని పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. మండలంలోని చక్రంపల్లి, మక్తతండా, టేకులపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల యువ నాయకులు 50 మంది మంగళవారం మోమిన్‌పేటలో ఎమ్మెల్యే సమక్షంలోబీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కుండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నర్సింహారెడ్డి, కర్ణం రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, మండల అధ్యక్షుడు వెంకట్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన చక్రంపల్లికి చెందిన యువకులు



బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి..

తాండూరు, నవంబర్ 21: తాండూరు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌లో వలసల జోరు కొనసాగుతున్నది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా గులాబీ కండువాలు కప్పుకుంటున్నారు. మంగళవారం తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, రితేశ్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు తాండూరులో ఎమ్మెల్యే రోహిరెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి బాసటగా నిలిచేందుకు బీఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. తమకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ పార్టీలో చేరిన యువతకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించాలని కోరారు. అత్యధిక మెజార్టీతో తమను గెలిపించేందుకు అందరూ సహకరించాలని కోరారు.